


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 166 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 16 మంగళవారం జులై 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-




## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ?

### ముందుగా కమలం గూటికి నలుగురు రాజసభ్యులు

### బావమర్దులు ఢిల్లీలో రాయభార ఒప్పందం

### వారం రోజుల్లో పూర్తి కానున్న ప్రక్రియ !

### కేటీఆర్ రాజకీయ భవితవ్యం జోరుగా చర్చ

హైదరాబాద్, జులై 15 తెలంగాణ రాజకీయం రసవత్తరంగా మారింది. బీఆర్ఎస్ ఉనికే ప్రశ్నార్థకం అయింది. ఓవైపు కాంగ్రెస్ పార్టీ, గులాబీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను లాగేసుకుంటోంది. ఇంకోవైపు బీజేపీ సైడ్ నుంచి కూడా కేసీఆర్‌పై ఒత్తిడి నెలకొంది. కవిత కోసం కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీలో జరిపిన మంతనాలు సక్సెస్ అయ్యాయి కానీ, కమలనాథులు పెట్టిన కండిషన్స్‌తో తీవ్ర చర్చల్లో ఉన్నారు కేసీఆర్. అయితే, దశల వారీగా విలీన మిగతా 2లో

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అడ్డంగా దొరికిపోయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ కుమార్తె కవిత, ప్రస్తుతం తీహార్ జైల్లో ఊచలు లెక్క బెడుతున్నారు. ఆమెను బయటకు తీసుకొస్తామని పార్టీ కార్యకర్తలకు చెప్పిన కేటీఆర్, ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలతో మంతనాలు జరిపినట్టుగా ప్రచారం జరుగుతోంది. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం, కవిత అప్రూవర్ కండి షన్స్‌తో కమలనాథులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా వార్తలు ఈ క్రమంలోనే విలీన ప్రక్రియ దశలవారీగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు కాంగ్రెస్ నేతలు

## కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎం రేవంత్

### మూడు సార్లు బీఆర్ఎస్ తరుపున గెలుపొందిన 'గూడెం'



బీఆర్ఎస్ పార్టీకి చెందిన పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నీలం మధు, శశికళా యాదవ్‌తో పాటు పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. 2

## జూరాల ప్రాజెక్ట్‌కు 2,894 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వరద



2

## ప్రజా పాలనలో దక్కే గౌరవం ఇదేనా?

### సీఎం రేవంత్‌ని సూటిగా ప్రశ్నించిన ఎమ్మెల్యే సబిత

### చెక్కుల పంపిణీలో కింద కూర్చొని నిరసన



2

ఆర్కేపురం డివిజన్ ఖిల్లా మైసమ్మ దేవాలయంలో బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. ప్రొటోకాల్ ఉల్లంఘించి ఓడిపోయిన కాంగ్రెస్ నాయకునితో చెక్కులు పంపిణీ చేయించడంపై మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కేంద్రం సాయంతో హైవే 44ను విస్తరిస్తాం

### నేషనల్ హైవే-44ను 12 లేన్లుగా చర్యలు

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



జాతీయ రహదారి-44ను 12 లేన్లుగా విస్తరించేందుకు చర్యలు చేపట్టినట్లు రోడ్లు, భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్, రాజాపూర్, నవాబ్‌పేట, మిడ్జిల్ మండలాల్లో రూ.118 కోట్ల నిధులతో చేపట్టిన డబుల్‌లేన్ బీటీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. 2

## ఇదేనా కాంగ్రెస్ పార్టీ మార్పు..?

### ఇదేనా ప్రజా పాలన..?

### రేవంత్ సర్కార్‌ను నిలదీసిన కేటీఆర్

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ఆర్కేపురం డివిజన్ ఖిల్లా మైసమ్మ దేవాలయంలో బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. 2




## అమ్మో గుడిలో దెయ్యం !

### ఒకప్పుడు భక్తులతో కిక్కిరిసిన గుడి

### నేడు పట్టపగలు కూడా వెళ్లలేని దౌర్భాగ్యస్థితి

### పూజారి మరణంతో ఆ గుళ్లో ఏం జరిగింది

### గుడి గంట మోగినా జనం గుండెల్లో దడ

### ఏదో అదృశ్య శక్తి ఉన్నట్లు ప్రచారం



కరీంనగర్, జులై 15 గుళ్లో ఏముంటుంది..? అంటే దేవుడనే సమాధానమే వస్తుంది. కానీ, అక్కడ గుళ్లో మాత్రం ఏముంటుందో తెలిస్తే మీరు అవ్వాకైపోతారు. ఆ అంధవిశ్వాసమే.. ఇప్పుడా గుడికి ఎవ్వరినీ పోకుండా చేసేసింది. మరి భక్తుడికి, భగవంతుడికి అనుసంధానమైన పూజారి మరణంతో ఆ గుళ్లో ఏం జరిగింది..? అదంతా తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..గుడికి వెళ్తే మనసు చాలా ప్రశాంతంగా, హాయిగా ఉంటుంది. కానీ ఆ గుడిలో అడుగుపెడితే కాళ్లు, చేతులు వణుకుతాయి. గుడి గంట మోగినా గుండె దడ పెరుగుతుంది. అరుపులు.. కేకలు.. పూనకంతో ఊగిపోయే జనాలు, వామ్మో.. ఒకటేమిటీ ఇంకా చాలానే కనిపిస్తాయి. ఆ ఆలయం ఎక్కడో లేదు మన తెలంగాణలోనే ఉంది. ఇదిగో మనం చూస్తున్న ఈ గుడి వాస్తవానికి వేణుగోపాలస్వామి ఆలయం. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం ఆర్నకొండలో ఉన్న ఈ ఆలయ చరిత్ర 150 ఏళ్ల కిందిది. అయితే గత 15 ఏళ్ల నుంచి ఇక్కడ సరిగ్గా ఇక్కడి దేవుడు పూజలకు నోచుకోవడం లేదు. గుడిలో చాలా సంవత్సరాలు పనిచేసిన పూజారి మరణంతో ఈ గుళ్లో దేవుడు కాక ఏదో అదృశ్య శక్తి ఉన్నట్టు ప్రచారం జరగడంతో జనం ఈ గుడికి రావడానికే బెంబేలెత్తిపోతున్నారు. 15 ఏళ్ల క్రితం హనుమంతు అనారోగ్యంతో మరణించడంతో ఇప్పుడు గుడి మూగబోయింది. అప్పటివరకు పెద్దఎత్తున భక్తులు, మానసిక రోగులు, వికలాంగులతో ఎప్పుడూ కళకళలాడిన గుళ్లో.. ఇప్పుడు భూత, ప్రేత, పిశాచాలు అవహించిందని స్థానికుల్లో భావన నెలకొంది. ఈ అపవాదు కూడా నాలుగు దిక్కులా పాకింది. ఇప్పుడు రాత్రి వేళ ఇక్కడికి స్థానికులు కన్నెత్తి చూడకపోగా.. పట్టపగలు సైతం ఇక్కడికి వెళ్లడానికి భయపడుతున్నారు. ప్రస్తుతం కరీంనగర్ శివార్లలోని తీగలగుట్టపల్లికి చెందిన ఓ పూజారి రెండు, మూడు నెలలకో సారి ఈ గుడికి వచ్చి దీపం పెడుతూ పోతుండగా.. మిగిలిన జనం మాత్రం ఆర్నకొండ వేణుగోపాలస్వామి ఆలయానికి రావాలంటేనే జంకుతున్నారు. మిగతా 2లో

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# గ్రామపంచాయతీ నుండి ఇంటికి అక్రమ కరెంటు కనెక్షన్

**ఎలక్ట్రిషన్ దాడితో ఆలస్యంగా వెలుగులోకి సంఘటన**

**అక్రమ కనెక్షన్ తో ప్రతిఫలం పొందింది ఎవరు ?**




**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండలం తాటిపెల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నుండి ఒక ఇంటికి కరెంటు కలెక్షన్ తీసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగుకి వచ్చింది.గ్రామపంచాయితి నుండి కరెంట్ కనెక్షన్ తీసుకొని వాడుకుంటున్నట్లు స్థానిక ప్రజల ద్వారాఇంచార్జ్ కార్యదర్శి కి విషయం తెలిసి గ్రామ పంచాయితిలో ఎలక్ట్రిషన్ సిబ్బందిని పిలిపించి అక్రమంగా గ్రామపంచాయితి కరెంట్ వాడుకుంటున్న ఆ కరెంట్ కలెక్షన్ కట్ చేపించారు.ఆధికారుల అదేశాలప్రకరం కరెంట్ కనెక్షన్ తీసివేయడంతో కోపంతో ఆదివారం రాత్రి ఎలక్ట్రిషన్ సిబ్బంది అయిన రాయమల్లు ఇంటికి వెళ్లి తనపై తన భార్యపై దాడి చేసినట్లు తెలిపాడు.దాడి చేసిన వ్యక్తులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

జిపి ఎలక్ట్రిషన్ పై దాడి జరిగిన మాట వాస్తవమని ఇన్చార్జ్ కార్యదర్శి రాధా తెలిపారు.విషయాన్ని ఎంపీడీవో మరియు మల్యాల ఎస్ఐ నరేష్ కు దృష్టి కి తీసుకెళ్లామని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

స్థానికుల వివరాల ప్రకారం

గ్రామానికి చెందిన ఒక కుటుంబం ముంబైలో నివాసం ఉంటూ తిరిగి గ్రామానికి వచ్చి వారి స్థలంలో చిన్న రేకుల షెడ్డు నిర్మించుకున్నారు.కుటుంబ తగాదాల వల్ల వారి భూ పంపకం జరగకపోవడం వల్ల గ్రామపంచాయితి నుండి ఎలాంటి పర్మిషన్ లభించలేదు.ఆ వ్యక్తికి కరెంట్ మీటర్ లభించకపోవడంతో ఇదే అదునుగా భావించి సమీపంలో ఉన్న గ్రామపంచాయితి నుండి కరెంట్ కనెక్షన్ తీసుకొని వాడుకుంటున్నట్లు ప్రజలు తెలిపారు.

సర్పంచ్ పదవి కాలం ఉన్న సమయంలోనే ఈ కనెక్షన్ పెట్టుకున్నారని స్థానికుల ద్వారా వాదనలు వినిపిస్తున్నాయి.ఆ సమయంలో ఉన్న కార్యదర్శి విషయం తెలియదా గ్రామపంచాయితికి సంబంధించిన కరెంటు బిల్లులను తనిఖీ చేస్తే ఇతరులు ఎన్ని నెలలుగా ఉపయోగిస్తున్నారనే విషయం బయటపడే అవకాశం ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డికి వినతిపత్రం

**ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ సమీర్**

**అక్షర విజేత మహేశ్వరం**తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి,ని మొహరం పీర్ల పండుగ సందర్భంగా పీర్లకోటలు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది,హైదరాబాద్ నగరం శ్రీనగర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, నివాసంలో వక్ఫ్ బోర్డు రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ సమీర్. మహేశ్వరం మండలం అమీర్పేట గ్రామ పీర్లకోటం గుమ్మటం నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మొహర్రం పీర్ల పండుగ ఉత్సవ కమిటీ మహేశ్వరం మండల అధ్యక్షుడు మహమ్మద్ జలాలుద్దీన్ . మహేశ్వర%శీ% ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా. మొహరం పీర్ల పండుగ ఉత్సవ కమిటీ సభ్యులు మహమ్మద్ హాబీబుద్దీన్. మహమ్మద్ నూరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు



# జిహెచ్ఎంసి అధికారులపై ఆగ్రహించిన అందెల

**గ్రేటర్ పరిధిలో ఎక్కడ చూసినా చెత్తనే అందెల శ్రీరాములు**

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్లోని ఎన్టీఆర్ నగర్లో బస్తి బాట చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరం మొత్తం చెత్తతో మునిగి తేలుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడున్న డివిజన్లను పట్టించుకోకుండా మళ్ళీ కొత్త మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో కలపడం సిగ్గుచేటు అన్నారు. హైదరాబాదులో పెరుగుతున్న కాలుష్యం నివారించడం పై చర్యలు చేపట్టి ప్రజలకు మేలు చేయాలని, అలాగే అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ముంత రాములు యాదవ్, వెంకట్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, మహిళా నాయకులు కరుణ, సుమలత, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి బిజెపి నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన కొలిచేలిమి స్వామి

**అక్షర విజేత గజ్వేల్ :**సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొలిచేలిమే స్వామి. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని, ప్రజలకు ఎల్లవేళల సేవలందించే పార్టీ అని, కార్యకర్తలే పార్టీకి పట్టుగోమ్మలని దేశంలో ఎక్కడా లేని విధంగా మన బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పథకాలను అమలు చేసి ప్రతి కార్యకర్తకు పథకాలను అందించిందని అన్నారు. బిఆర్ఎస్ శ్రేణులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తిగుల్ల కిష్టయ్య, మైసని రాజు పిట్ల స్వామి లచ్చమొల్ల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**ఉమా కేదారేశ్వరుని దర్శించుకున్న పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి**

**అక్షరవిజేత, పాపన్నపేట**పాపన్నపేట మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామ శివారులో ప్రముఖ దేవాలయంగా అలరారుతున్న శ్రీ ఉమా కేదారేశ్వర స్వామి వారిని సోమవారం రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, రామ్ శర్మ, శ్యాంసుందర్ శర్మ, భక్తులు ఏడుపాయల ఆలయ మాజీ చైర్మన్ పార్శ్య నర్సింలు గుప్తా, మాజీ డైరెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, ఎర్రం రవీందర్, బెజగం రవీందర్, యాబన్న,నారాయణ,హరికుమార్ సాయిబాబా,మహేందర్, దీపక్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఈస్గాం శివ మల్లన్న ఆలయంలో శాకంబరీ ఉత్సవములు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**–కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం ఈస్గాం శివమల్లన్న ఆలయంలో పవిత్ర ఆషాఢ మాసంను పురస్కరించుకుని శ్రీమహాకాళి అమ్మవారు శ్రీ శీతలమాత అమ్మవారు గర్భాలయంలో కొలువైన శ్రీ పార్వతిదేవి మాతలకు శాకాంబరి ఉత్సవమును నిర్వహించారు శివమల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించి తదుపరి ముగ్గురు అమ్మలకు అభిషరేకములు కూరగాయలతో అమ్మవార్లకు ప్రత్యేకాలంకరణ చేశారు ఆలయానికి వచ్చిన భక్తులకు పండితులు తీర్థప్రసాదములు అందజేసారు

# వేలాదిమందిలతో కీటకిటలు ఆడిన దేవస్థానం శ్రీ భువమ్మ తల్లి దేవస్థానం

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**–రెబ్బెన మండలం పుంజుమేరగూడా మొహర్రం ఉత్సవాల సందర్భంగా 7 వ రోజు చిన్న సరిగెత్తు సందర్భంగా వేలాది మంది.భక్తులు,దర్శించుకున్నారు మళీధ మొక్కులను సమర్పించుకున్న భక్తులు అనంతరం అన్నదానం ప్రసాదం స్వీకరించారు రాత్రి 1:15 నిమిషాలకు శ్రీ భువమ్మ తల్లి భక్తులకు దర్శనమిస్తుంది



అనంతరం నక్కలగూడ రెబ్బెన గంగాపూర్ ఊరేగింపు కోసం బయలుదేరాయి మరియు తేది 16 జూలై మంగళవారం రోజున ఉదయం నుండి పెద్ద సరిగేతు సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి మహారాష్ట్ర మరియు అంతర్రాష్ట్ర భక్తులు వారి మలిద మరియు షర్బత్ సంతానం కలిగిన వారు పుట్టువెంట్రుకలు మొక్కులను తీర్చుకునడానికి వస్తారు అదే రోజు రాత్రి 1:15 ని" లకు దేవస్థానం లోని అన్ని దేవుళ్ళ భక్తులకు దర్శనమిస్తాయిరోజంతా అన్నదాన కార్యక్రమం దేవస్థాన కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు తెలిపారు

# గుంతలో దిగబడిన లారీ.. బయటకు తీస్తున్న సిర్పూర్ ఎస్ఐ

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

సిర్పూర్– వేంపల్లి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ వద్ద రోడ్డుపైన గుంతలు ఏర్పడి సోమవారం పడిన వర్షానికి గుంతలో లారీ దిగబడింది. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సిర్ఫూర్ ఎస్ఐ దికొండ రమేష్ సిబ్బంది తో కలిసి లారీని బయటకు లాగే ప్రయత్నం చేస్తున్నారు. అక్కడికి చేరుకున్న సీపీఎం నాయకులు ముంజం ఆనంద్ మాట్లడుతూ. ఫ్లైఓవర్ బ్రిట్ట్ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు బ్రిడ్జిను అందుబాటులోకి తేవాలని అన్నారు.



## ముత్యంపేట గ్రామంలో ఫీవర్ సర్వే



అక్షర విజేత మల్యాల కొండగట్టుమల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక మరియు ప్రోగ్రాం ఆఫీసర్ జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ఫీవర్ సర్వే నిర్వహించారు.డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇంటి పరిసరల్లో నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలని,నీటి నిల్వ ఉన్న ఏరియా లో డెంగ్యూ దోమలు తయారవుతాయి, కావున ఎట్టి పరిస్థితి లో నీళ్లు నిల్వ ఉండకుండా చూడాలన్నారు.ఎవరికైనా జ్వరం వస్తే వెంటనే మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చి టెస్టులు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు మందులు వాడుకోవాలన్నారు.ముత్యంపేట హెల్త్ సెంటర్ లో మెడికల్ క్యాంపు నిర్వహించి డెంగ్యూ పై అవగాహనా కల్పించారు.కార్యక్రమంలో డాక్టర్ జైపాల్ రెడ్డి ప్రోగ్రాం,డాక్టర్ మౌనిక,ఏఎన్ఎం అహల్య,ఆశాలు పాల్గొన్నారు.

## తిమ్మాపురం గ్రామ పంచాయతీలోని పీర్ల పండుగ

పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి



అక్షరవిజేత, దేవరకొండపీర్ల పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించి దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరు సకాలంలో వర్షాలు కురిసి పసిడి పంటలు భాగా పండి రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం జాలే అండాలమ్మ వెంకట్ రెడ్డి ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ జాలే తిలక్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్,తిరుపతిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, బస్వరెడ్డి,కొండల్ రెడ్డి, లోహిత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటయ్య ఖాన్ పాషా, రహీం పాషా, షేక్ లతీఫ్, షేక్ జహంగీర్, షేక్ పాషా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీలు సత్వరమే పరిష్కారం: జిల్లా కలెక్టర్

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-



ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే అధికారులను ఆదేశించారు సోమవారం ఆసిఫాబాద్ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను ఆయన స్వీకరించారు అధికారులు అర్జీలను పరిశీలించి తర్వగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు

# అంబటిపల్లిలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

అంగన్వాడీలో పిల్లలకు ఆటపాటలతో విద్య

పోషకాలు తల్లికి ఆహారం బిడ్డకు ఆరోగ్యం.

అక్షర విజేత, మహాదేవపూర్:భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలోని అంబటిపల్లి మేడిగడ్డ అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం అంగన్వాడీ టీచర్స్ నిర్వహించడం జరిగింది. అంగన్వాడీ టీచర్ శ్రీకళ మాట్లాడుతూ రెండు నుండి ఐదు సంవత్సరాలు లోపు పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని అంగన్వాడీలో ఆటపాటలతో విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడిలోని పిల్లలకు పోషకాలతో కూడిన బాలామృతం చిరుధాన్యాలు అందించడం జరుగుతుందని దీనివల్ల పిల్లలు పుష్టిగా బలంగా తయారవుతారని గర్భిణీలకు రక్తహీనత తగ్గి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అంగన్వాడీలో ఆట పాటలతో విద్యను అభ్యసించడం వల్ల పిల్లలకు మేధో వికాసం పెంపొందుతుందని తెలియజేశారు. అనంతరం పిల్లలు మరియు తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శ్రీకళ .విజయ. పద్మ. విజయలక్ష్మి పాల్గొన్నారు.



# వంటి మామిడి సైనిక్ స్కూల్ పై చర్యలు ఏవి

పాఠశాల యాజమాన్యానికి కొమ్ముకాస్తున్న

జిల్లావిద్యాశాఖ అధికారులు

పి డి ఎస్ యు సిద్దిపేట జిల్లా కమిటీ డిమాండ్

అక్షర విజేత గజ్వేల్:సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి గ్రామం సమీపంలో ఆర్ వి యం హాస్పిటల్ వద్ద ఉన్న వెరిటాస్ సైనిక్ స్కూల్ యాజమాన్యం పూర్తిస్థాయిలో విద్యాశాఖ అనుమతులు లేకుండా యుడైస్ నంబర్ రాకముందే అన్ని రకాల పర్మిషన్లు వచ్చాయని చెబుతూ సీబీఎస్ఈ పరిమిషన్ లేకుండా ఉంది అని చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి సైనిక్ స్కూల్ పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ మంచి మంచి పాఠశాలల్లో తమ పిల్లల్ని చదువుపించాలి అని ఉద్దేశం ఉన్న విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాన్ని అవసరంగా మలుచుకొని లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు.ఈ వెరిటాస్ సైనిక్ స్కూల్ వాళ్ళు, సేవా దృక్పథంతో పాఠశాలను ఏర్పాటు చేశామని చెబుతూ హిస్టారీతిగా ఫీజులను వసూలు చేస్తున్నారు. ఇంకా పూర్తిస్థాయిలో పాఠశాల బిల్డింగు మరియు ఆవరణ పూర్తి కాకముందుకే పాఠ్యాంశాలు ప్రారంభించి హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్తూ వేలాది రూపాయలు వసూలు చేస్తూ నాణ్యతలేని భోజనాన్ని పెడుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా హంగులు ఆరు బాటలకే పరిమితమైపోతున్న ఈ సైనిక్ స్కూల్ పాఠశాలలో చదివితే విద్యార్థులు సైనికులు అవడం ఏమో కానీ కచ్చితంగా అనారోగ్యానికి గురవుతారని పిడిఎస్ యు గా వాళ్ళు ఆరోపించారు. అదేవిధంగా లంచాలకు మంచాలు వేస్తున్న జిల్లా విద్యాశాఖ యాజమాన్యం ఈ స్కూలు పైన వెంటనే చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ దృష్టికి ఈ స్కూల్ పై మరియు విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని లేదంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ముందస్తుగా హెచ్చరిస్తున్నాము అనిఅన్నారు.




# మొహర్రం వేడుకలలో శాంతిభద్రతల దృష్ట్యా పోలీసుల పర్యవేక్షణ

అక్షర విజేత మల్యాల కొండగట్టుమల్యాల మండలం లో మొహర్రం సందర్భంగా ప్రతి సంవత్సరం మొక్కులతో పెద్దపులి వేషాలు వేసి పండుగను ఘనంగా జరుగుతాయి.ఆదివారం ఒక వ్యక్తి అస్తస్వతకు గురై మరణించడం,ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాల్సిన వేడుకలు సరదాగా మొదలు పెట్టి పెద్దపులి వేషాలు వేసిన యువత గ్రూపులుగా ఏర్పడి ఎదుర్పడినప్పుడు గొడవలుపడటం నృత్యాలు చేయడం బాణాసంచా కాల్చడం,మద్యం సేవించడం లాంటివి చేస్తూ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నడంతో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎస్సై నరేష్ సోమవారం పోలీస్ సిబ్బందిని మండల కేంద్రంలోని అంగడి బజార్లో బందోబస్తు చేయించారు.పెద్దపులి వేషాలు వేసిన గ్రూప్ల యొక్క వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ పెద్దపల్లి వేషదారులు ప్రశాంతంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మొక్కులు తీర్చుకోవాలని శాంతిభద్ర లకు విఘాతం కల్పిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# లారీలో అక్రమంగా రవాణా చేస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యం 80 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను పట్టుకున్న జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్

అక్షర విజేత గజ్వేల్ :

జగదేవపూర్ మండల కేంద్రంలో బుద్ధ రాములు తండ్రి నారాయణ, గ్రామం జగదేవపూర్, గుర్రం రాములు, ఇరువురు కలసి లారీలో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యం జగదేవపూర్ నుండి హైదరాబాదుకు రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ సిబ్బందితో కలిసి వెళ్లి పట్టుకున్నారు.జగదేవాపూర్ ఎస్ఐ చంద్రమోహన్, కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూపోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ అందర్ లేదా జగదేవపూర్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు తప్పనిసరి



అక్షర విజేత సంగారెడ్డి జూలై 15సదాశివపేట మండలంలోని వెంకటాపూర్ లోని పాఠశాల యందు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నర్సింలు మరియు ప్రసన్న ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు సురేష్, గ్రామ ఎంపిటిసి ఒగ్గు శ్రీనివాస్, మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయంతి పాఠశాల ఉపాధ్యాయులు శ్రీశైలం, ప్రీతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ప్రసన్న విజయ్ కుమార్ జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది ప్రధానోపాధ్యాయురాలు జయంతి పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు వారి తండ్రి నాగయ్య గారి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు శంకర్ ప్రీతి ఉపాధ్యాయులను సన్మానంతో ఆహ్వానించడం జరిగింది వీడ్కోలు పొందుతున్న ఉపాధ్యాయులకు సన్మానంతో వీడ్కోలు పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు తప్పనిసరిగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్ పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజావాణిలో దరఖాస్తులు, స్వీకరించిన ప్రభుత్వ ఉద్యోగులు

అక్షరవిజేత, దేవరకొండ డిండి, మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాలలో భాగంగా డిండి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుండి పలు సమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకున్నారు, మొత్తం 17 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో డానియల్ తెలియజేశారు, మండల కేంద్రంలోని వివిధ సమస్యలపై వంగాల శేఖర్ రెడ్డి దరఖాస్తు చేశారు, దిండి మండల కేంద్రంలోని కోతుల బెడద పై ,వీధి కుక్కల స్వైర్య విహారంపై ,పందుల సంచారం పై ,దరఖాస్తు చేస్తూ వాటిని నిర్మూలించుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు, ఈనాటి ప్రజావాణికి మండల ప్రత్యేక శ్రీలక్ష్మి అధ్యక్షత వహించగా ,ఎంపీడీవో డా నియల్ అధికారి , ఆఫీసర్ డాక్టర్ శైలి, ఏఈ విజయ్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రేణుక రెడ్డి, ముజీబ్ గ వివిధ శాఖల అధికారులు , గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా రిటైర్డ్ ఎంఈఓ కే మహేందర్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

అక్షరవిజేత, పాపన్నపేట పాపన్నపేట మండల రిటైర్డ్ మండల విద్యాధికారి, మండల కేంద్రమైన పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే మహేందర్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన పాపన్నపేటలోని మహేందర్ రెడ్డి నివాస గృహంలో స్నేహితులు,ఆత్మీయులు, శిష్యులు మహేందర్ రెడ్డి తో కేకు కట్ చేయించి, జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినోత్సవ వేడుకల్లో రిటైర్డ్ ఎంఈఓ బి మోహన్ రాజ్, పాపన్నపేట మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, గ్రంథాలయ లైబ్రరీ కే నరేందర్ రెడ్డి, మల్లంపేట మాజీ సర్పంచ్ పట్లోళ్ల బాపురెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు టప్ప రాములు,జర్నలిస్టులు ఎన్ బాలకిషన్, కల్లేటి సంగమేశ్వర్, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, మహేందర్ రెడ్డి శిష్యవర్గం,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులను మోసం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

**బీఆర్ఎస్ నేత,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



అక్షర విజేత నర్సంపేటబిరైతు రుణమాఫీపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు రైతును మోసం చేసేవిగా ఉన్నాయి.గైడ్ లైన్స్ పూర్తిగా రైతు వ్యతిరేఖంగా ఉంది.ఇది ముమ్మాటికి రైతును మోసం చేయటమే.పెట్టుబడి సమయంలో రైతులు ఇప్పటికిప్పుడు మిగతా డబ్బులు మెడమీద కత్తిపెట్టి చెల్లించమంటే ఎలా చెల్లిస్తారనే ఇంగీతజ్ఞానం కాంగ్రేస్ ప్రభుత్వానికి లేదు..రుణం పొందిన తర్వాత బిడ్డ పెండ్లికో లేక ఇతర సమస్యలతో భూమిని అమ్ముకున్న రైతులకు గతంలో ఉన్న రుణాన్ని మాఫీ చేయకుండా చేసే విదంగా ఈ గైడ్ లైన్స్ ఉన్నాయి.కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ను సమీక్షిస్తే 40% కూడా రైతులకు రుణమాఫీ వర్తించే అవకాశం లేదు.. 60% పైబడి రైతులను మోసం చేసినట్టేరుణాలు రీ షెడ్యూల్ అయితే రుణమాఫీ వర్తించదని చెప్పడం కూడా మోసమేఏదేని ప్రత్యేక పరిస్థితులు, పకృతి వైపరిత్యాల దృష్ట్యా పంటలు నష్టం జరిగిన ప్రతీసారి రుణాలు రీషెడ్యూల్స్ చేస్కోవటం, తిరిగి కొత్త రుణం పొందటం రైతు హక్కు బ్యాంకర్స్ గైడ్ లైన్స్, ఆర్బీఐ గైడ్ లైన్స్ లోనే ఇది స్పష్టంగా ఉంది.. రీ షెడ్యూల్ చేసిన రుణాలకు రుణమాఫీ వర్తించదనటం మోసమే.వరంగల్ జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా పకృతి వైపరిత్యాలతో రైతు నష్టపోయాడు.. ప్రభుత్వ రికార్డుల్లో ఆదారాలు కూడా ఉన్నాయి.వీరికి అర్హత లేనట్లేనా– ఇది రేవంత్ ప్రభుత్వం రైతులను నయవంచన చేసే మార్గదర్శకాలేరైతుకు రుణమాఫీని ఎగ్గొట్టేందుకు విడుదల చేసిన మార్గదర్శకాలే.. తక్షణమే ఈ మార్గదర్శకాలను రద్దు చేయాలి.ఏ బ్యాంకులో అయిన రైతు తీసుకున్న 2 లక్షల రుణం బేషరతుగా మాఫీ చేయాలి.. లేదంటే రేవంత్ ప్రభుత్వం ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరగలేరు.. మంత్రులు జిల్లాలకు రాలేరుబీఆర్ఎస్ ప్రభుత్వం రెండుమార్లు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేసింది. గతంలో రుణం తీసుకున్న అందరికి ఎలాగైతే వర్తింపజేసారో నేడు అదే మాదిరి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.రుణమాఫీ గైడ్ లైన్స్ ఆర్బీఐ గైడ్ లైన్స్ కు, బ్యాంకుల మార్గదర్శకాలకు,పైనాన్స్ డిపార్ట్ మెంట్ ఉద్దేశ్యాలకు, కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన మెనిఫెస్టోకు పూర్తి విరుద్ధం.. రైతులు రోడ్లపైకి వచ్చే పరిస్తితి తెచ్చుకోకుండా వెంటనే ఈ గైడ్ లైన్స్ రద్దు చేయాలని ప్రభుత్వానిహెచ్చరించారు,

# పి డి యు ఎస్ జిల్లా అధ్యక్షులు హాలింపాషా ముందస్తు అరెస్టును ఖండిస్తూ

అక్షర విజేత గద్వాల్ బ్యూరో
నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టులు పెంచాలి గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులకు మద్దతు నిరుద్యోగులు సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పి డి యు ఎస్ జిల్లా అధ్యక్షుడు హాలీంపాష ముందస్తుగా అక్రమ అరెస్టు చేయడంతో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మాజీ కార్యదర్శి అంగడి బసవరాజ్ , టిఆర్ఎస్ వెంకటేష్ కంగారుతిమ్మప్ప విద్యార్థి సంఘం నాయకుడుకి మద్దతు తెలిపారు నిరుద్యోగుల డిమాండ్లనుపరిష్కరించాలని కోరారు

# కోదాడ కోర్టు ఏజీపీ గా సంపేట సుధాకర్ గౌడ్



అక్షరవిజేత కోదాడకోదాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా సంపేట సుధాకర్ ను నియామకం చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. సుధాకర్ 2007 నుండి న్యాయవాద వృత్తిలో ఉంటూ కక్షీదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా సంపేట సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ గవర్నమెంట్ లీడర్ గా కేసుల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తన నియమాకానికి సహకరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి లకు కృతజ్ఞతలు తెలిపారు. సుధాకర్ ఎంపిక పట్ల పలువురు బంధువులు మిత్రులు న్యాయవాదులు అభినందనలు తెలిపారు

# టీ డీ పీ గుమ్మనూరు జయరాం ఎమ్ ఎల్ ఏ వాల్మీకి సభలో పాల్గొనడం జరిగింది



అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో
అలంపూర్ నియోజకవర్గం వాల్మీకి ప్రజాప్రతినిధుల సన్మాన సభగుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు తయుడు గుమ్మనూరు ఈశ్వర్, సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి మరియు ఆదోని శాసనసభ్యులు డిఅర్.పార్థసారథి తెలంగాణ రాష్ట్రం లోని అలంపూర్ లో వాల్మీకి సామాజికవర్గ ప్రజలు నీలి నివాసులు,బిచూపాలి నాయుడు వై వెంకన్న నాయుడు ఇతరుల పెద్దమనుషుల ఆహ్వానం మేరకు అలంపూర్ నియోజకవర్గ వాల్మీకి ప్రజాప్రతినిధుల సన్మాన సభ కు గుంతకల్ నియోజకవర్గ ఏం ఎల్ ఏ గుమ్మ నూరు జయరాం వచ్చారు

# ఆశ చూపితే ఆకర్షితులు కావద్దు

**యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలి**

**సైబర్ మోసాలపై 1930 వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలి**

**సైబర్ నేరాలపై అవగాహన సదస్సులో మాట్లాడిన కోదాడ పట్టణ సీఐ రాము**



అక్షరవిజేత కోదాడసైబర్ నేరగాళ్లు ఓటిపి వివరాలు, ఏటీఎం కార్డు వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు, చెప్పి డబ్బులు వస్తాయి అని ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దని కోదాడ పట్టణ సిఐ రాము అన్నారు.సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కోదాడ పట్టణంలోని సుగుణ ఇంటర్,డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై పోలీస్ కళబృందలతో విద్యార్థినిలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.అనంతరం సిఐ మాట్లాడుతూ... సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని, ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురి కావద్దని తెలిపారు. సైబర్ మూసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. యువతలోన్యాకులకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం పోలీస్ కళాబృందం వారితో సాంస్కృతిక పాటలతో అవగాహన కల్పించారు.

# పార్టీ ఏదైన మనవాడే గెలవాలి..



**అక్షర విజేత అల్లంపూర్**

అప్పుడే రాజ్యాధికారాన్ని సాధిస్తాం

ఆత్మీయ సన్మాన సభలో ఎమ్మెల్యేలు పార్థసారథి గుమ్మనూరు జయరాములువాల్మీకులంతా ఏకతాటిపై నిలవాలి కర్నూలు వైసీపీ ఎమ్మెల్సీ మధుసూదన్ నాయుడు వేలాదిగా తరలివచ్చిన వాల్మీకి నాయకులు నీలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సభ సక్సెస్..అల్లంపూర్ నుంచి భారీ ర్యాలీ, గజమాలతో స్వాగతం పలికిన వాల్మీకులు రాజకీయాలు వేరైనా పార్టీలు వేరైనా ఎన్నికలు ఏవైనా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాములు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిఅన్నారు. ఈ సందర్భంగా వారు వైసిపి కర్నూలు ఎమ్మెల్సీ మధుసూదన్ నాయుడు ఆంధ్రప్రదేశ్ టీడీపీ మహిళా కార్యనిర్వాహకురాలు గుడిసె కిష్టమ్మ లతో కలిసి అల్లంపూర్ చౌరస్తాలో ఐక్య వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ ఎంపిటిసి నీలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి ప్రజాప్రతినిధుల సన్మాన సభ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాములు మాట్లాడుతూ.. నా రాష్ట్రంలోని వాల్మీకులను నమ్ముకుని వైకాపా నుండి అదే నమ్మకంతో వాల్మీకులంతా ఏకతాటిపై కొచ్చి నన్ను మూడవసారి గెలిపించారని గుమ్మనూరు జయరాములు అన్నారు. వాల్మీకి సమాజం తమ హక్కుల కోసం పోరాడుతుందని అన్నారు. ఇది గుర్తించిన ఏపీలోని రాజకీయ పార్టీలు వాల్మీకులకు టికెట్లు ఇచ్చి గౌరవిస్తున్నాయని అదే నమ్మకంతో వాల్మీకులంతా ఏకమై వాల్మీకి నాయకులను గెలిపిస్తున్నారని అన్నారు. కానీ తెలంగాణలో ఉన్న రాజకీయ పార్టీలని వాల్మీకుల ఓట్లతో గద్దనెక్కుతూ వాల్మీకులను విస్మరిస్తున్నాయని అన్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 6 లక్షల ఓట్లు ఉన్న వాల్మీకులకు టికెట్లు ఇవ్వడం లేదని రాజకీయంగా ఆర్థికంగా అనగదొక్కుతున్నారని ఆయన అన్నారు. భవిష్యత్తులో గద్వాల చక్రం తిప్పే నాయకుడిగా నీలి శ్రీనివాసులు చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. అనంతరం ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా వాల్మీకులు అనగా పడుతున్నారని వాల్మీకుల హక్కుల కోసం తాను ఎన్నికల ప్రచారంలో మోడీ సభలో ఆయన దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఉత్తర భారత దేశంలో వాల్మీకి సమాజానికి చెందిన వారంతా ఎస్టీలుగా ఉన్నారని కానీ ఏపీ తెలంగాణలో వాల్మీకులు ఎందుకు బీసీలుగా అనగా పడుతున్నారని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు చెప్పారు. కచ్చితంగా వాల్మీకులకు న్యాయం చేస్తానని స్వయంగా ప్రధానమంత్రి మోడీగారి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వాల్మీకి నాయకులు అన్ని పార్టీలలో ఉండాలని అన్ని ఎన్నికలలో పోటీ చేయాలని టికెట్టు రాకపోయినా ఇండిపెండెంట్గా నిలబడి ప్రజలను చైతన్యపరిచి విజయం సాధించాలని అన్నారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన వాడు ఎవరి నిలబడిన బోయలంతా ఐక్యతతో ఉండి ఓటు వేయాలని అన్నారు. రాజకీయ పార్టీలు మన సామాజిక వర్గానికి టికెట్లు ఇవ్వకపోతే ధైర్యంగా ముందుకు వచ్చి మా వాడికి టికెట్ ఇస్తేనే మీ పార్టీకి ఓటేస్తామని ధైర్యంగా చెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అల్లంపూర్ నియోజకవర్గం లో అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో వాల్మీకులు పోటీ చేయాలని వారి విజయం కోసం అవసరమైతే నేను కూడా వచ్చి ప్రచారం చేస్తానని అన్నారు. తాను వైసీపీ పార్టీలో ఎమ్మెల్సీ అయిన వాల్మీకులనంతా ఏకతాటిపైకి తీసుకువచ్చే దాన్లో భాగంగా ఈ సభలో పాల్గొంటున్నానని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ నాయుడు అన్నారు. మేమంతా రాజకీయాలు వేరైనా పార్టీలు వేరైనా వాల్మీకుల కోసం కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నామని ఇదే స్ఫూర్తితో తెలంగాణలో వాల్మీకులు ఐక్యతతో ఉండాలన్నారు. ఐక్య వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాయతూరు మద్దిలేటి అధ్యక్షతన ఎర్రవల్లి మాజీ ఎంపీటీసీ నీలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వాల్మీకి ప్రజాప్రతినిధుల సన్మాన సభకు ముఖ్య అతిథులుగా గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, ఆదోని శాసనసభ్యులు పార్థసారథి, కర్నూల్ వైసీపీ ఎం ఎల్ సి మధుసూదన్ నాయుడు, గుడిసె కృష్ణమ్మ టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి, వీరాంజనేయులు మాజీ చైర్మన్ రామానాయుడు బైరాపురం రమణ, మేడికొండ మాజీ సర్పంచ్ వెంకటేష్ నాయుడు, ధనుంజయ, పైపాడు మోహన్, జగన్మోహన్ నాయుడు, సంజీవ నాయుడు, కృష్ణయ్య, గోకులపాడు శేషు, సంజీవ, మరియు అల్లంపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఐజ రాజోలి వడ్డేపల్లి ఇటిక్యాల మనోపాడు ఉండవెల్లి అల్లంపూర్ మండలాలలోని ఆయా గ్రామాల నుండి సుమారు 8వేల మంది వాల్మీకి సోదరులు పాల్గొన్నారు..

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్: ఎమ్మెల్యే విజయుడు



**అక్షర విజేత వడ్డేపల్లి** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల పరిధిలోని బుడమర్సు గ్రామానికి చెందిన సుఖవాసి ముక్తేశ్వర ప్రసాద్ లక్ష రూపాయలు, అనంతమ్మ 18000 పార్వతమ్మ 16000 జిల్లెడుదీన్నే గ్రామానికి చెందిన వి శేషమ్మ లక్ష రూపాయలు జూలకల్లు గ్రామానికి చెందిన గొల్ల పెద్ద రాముడు 44000 రవీందర్ 60000 తనగల గ్రామానికి చెందిన మహేశ్వరి 23,000 రవికుమార్ ఆచారి 200000/- శాంతినగర్ పట్టణంలో సోమయ్య చారి 44000/- చెక్కులను ఎమ్మెల్యే విజయుడు స్వయంగా ఇంటికి వెళ్లి అందజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన గద్వాల ఎమ్మెల్యే

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో**



గట్టు ఎత్తుపోతల పథకం రిజర్వాయర్ నిర్మాణానికి నిధుల విడుదల చేయాలని గద్వాలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి అయ్యే విధంగా నిధులు కేటాయించాలిపలు అభివృద్ధి పనులపై వినతి పత్రం అందజేత హైదరాబాద్ నందు సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల నియోజకవర్గంలోని నెట్టెంపాడు, ర్యాలంపాడు, ప్రాజెక్టుల నిర్మాణంలో నీటి సామర్థ్యంలో పెంచాలి. అదేవిధంగా గట్టు ఎత్తిపోతల పథకం నీటి సామర్థ్యాన్ని పెంచుతూ నిర్మాణానికి నిధులను విడుదల చేయాలని కోరారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పెండింగ్ పనుల కోసం నిధులను విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా గద్వాల నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి అయ్యే విధంగా త్వరగా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయడానికి నిధులను విడుదల చేసి గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు.సీఎం స్థానికులంగా స్పందించి ఎమ్మెల్యే చెప్పిన వాటిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి త్వరగా పూర్తి అయ్యే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు.

## అంతక్రియలకు ఆర్థిక సాయం అందించిన కదేరె శేఖర్ యాదవ్



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో** ఉర్కొండ మండలం జకినాలపల్లి గ్రామానికి చెందిన పోలే జెల్లయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది..ఈ విషయం ఉర్కొండ మండల యూత్ వింగ్ అధ్యక్షులు కదిరే శేఖర్ యాదవ్ ఈ విషయం తెలుసుకున్న .వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతపం తెలిపి తక్షణ సహాయం అంతక్రియలు ఖర్చులకోసం మొత్తం 5,000-/రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఉర్కొండ మండల యూత్ వింగ్ అధ్యక్షులు కదిరే శేఖర్ యాదవ్వారి కుటుంబ సభ్యులు నరసింహ కొడుకు కి అందజేశారు..ఈ కార్యక్రమంలో.టిఆర్ఎస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు

## శ్రీగిరిపల్లి గ్రామంలో కనువిప్పు కార్యక్రమం నిర్వహించిన పోలీసు కళాబృందం



**అక్షర విజేత గజ్వేల్:**పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం తేదీ: 15-07-2024 రాత్రి గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీగిరిపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగిందిగజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, ఈ సందర్భంగా మాట్లాడుతూగంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, మరియు పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, ఏం చేస్తున్నారు, ఎవరెవరితో తిరుగుతున్నారు, వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా,ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉంటే ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తెలిపారు. యువతి యువకులను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అట్టి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారుపోలీస్ కళా బృందం కనువిప్పు అనే కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాల పై మరియు మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు గురించి, పేకాట ఆడుట వలన కుటుంబలో జరుగుతున్న పరిణామాలను, వరకట్నం వలన జరుగుతున్న సంఘటనలు గురించి, ఈమధ్య జరుగుతున్నఆత్మహత్యలుగురించి, మరియు వృద్ధులైన తల్లిదండ్రులను మంచి చూసుకోవాలి, డ్రైవింగ్ లైసెన్స్ , షీ టీమ్స్ జరుగుతున్న సైబర్ నేరాల గురించి పాటల ద్వారా, సిడిల ద్వారా కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, పాటల రూపంలో మరియు నాటకం రూపంలో ప్రజలను చైతన్య పరిచినారు.గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎస్ఐ శంకర్, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్ బడి బాట.

అక్షర విజేత తల్లాడ:తల్లాడ మేజర్ పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ అంగన్ బడి కేంద్రం నందు అమ్మమాట అంగన్వాడి బాట ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.



సూపర్వైజర్ రోజా కరుణ, ఎంపీటీసీ చల్ల తిరుమల దేవి మాట్లాడుతూ అంగన్వాడి స్కూల్ పరిధిలో రెండున్నర సంవత్సరంలోపు పిల్లలందరూ అంగన్వాడీ కేంద్రంలో నర్సరీ క్లాసులో పంపించాలని అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటలతో కూడిన విద్యను అందించడం జరుగుతుంది అని దీనివల్ల పిల్లలు ఎదుగుదలకు సహాయపడుతుందని తెలిపారు. అనంతరం ఏఎల్ఎంఎస్ఎస్ సభ్యులు , ఎస్ హెచ్ జి సభ్యులు , గ్రామంలోని తల్లులతో ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చల్ల తిరుమల దేవి , అంగన్వాడి టీచర్ శైలజ , గ్రామంలోని, మహిళలు, తల్లులు , పిల్లలు, కిషోర్ బాలికలు పాల్గొనడం జరిగింది.

అక్షర విజేత

# పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుని,ఉపాధ్యాయురాలులకు ఘనంగా సన్మానం


అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో జోగులాంబ గద్వాల్ మల్దకల్ గెలుకు లో నూతనంగా పాఠశాలకు వచ్చిన ప్రధానోపాధ్యాయుడు శంకర్ సార్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో గ్రామ పెద్దలు చక్రధర్ రెడ్డి , చాంద్బాషా ,గౌస్ నూతనంగా వచ్చిన ఉపాధ్యాయుని,ఉపాధ్యాయురాలులు,అంగన్వాడి టీచర్లు,పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసే కార్మికులు, గ్రామస్తులు పెద్దలు. యువతీ యువకులు పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వలకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించి, వీడ్కోలు తెలపడం జరిగింది.ప్రత్యేకంగా తమ పిల్లలు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు, తమ పిల్లలకు చదువు నేర్పిన సార్ వాళ్లకు సలాం ఖాన్ సార్ కి, బజారన్న సార్ కి,మేడం వాళ్లకు అరుణ టీచర్ కి, లక్ష్మీ టీచర్ కి తమ కుటుంబ సమేతంగా ఘనంగా సన్మానం చేసి మిఠాయిలు తినిపించి గురువులు ఎక్కడున్నా ఎక్కడికి బదిలీ అయినా తమ వంతు కృషితో గట్టి పట్టుదలతో చదువును పిల్లలకు నేర్పించాలని, ఈ రోజుల్లో ఈ కాలంలో చదువు ఒక్కటే మనిషిని ఒక చక్కటి దారిలో, ఉన్నతమైన స్థానంలో ఉంచగలదని, చదువుకు ఉన్నంత పవర్ దేనికి లేదు కావున పిల్లలకి చక్కటి పదునైన చదువులు, విద్యాబుద్ధులను, సంస్కారాన్ని నేర్పించగలరని ఎల్కూర్ రంగన్న (బి జి అర్)కుటుంబ సమేతంగా వేడుకుంటూ వీడ్కోలు తెలపడం జరిగింది.



# ఆన్ లైన్ మట్కా


## యువత జీవితాలను బుగ్గిపాలు చేస్తున్న మట్కా శివారు ప్రాంతాలే అడ్డాగా మట్కా కేంద్రాలు

## ఎలాక్ట్రానిక్ పద్ధతిలో చెల్లింపులు . సీపీ ఉక్కుపాదం మోపేనా?



| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 04/01/20 to 09/01/21 | 238 | 38 | 125 | 449 | 73 | 247 | 135 | 91 | 146 | 246 | 22 | 129 | 480 | 27 | 277 | 390 | 22 | 570 |
| 11/01/21 to 16/01/21 | 136 | 08 | 233 | 250 | 75 | 889 | 345 | 26 | 899 | 677 | 09 | 225 | 456 | 50 | 190 | 257 | 44 | 680 |
| 18/01/21 to 23/01/21 | 569 | 07 | 269 | 127 | 05 | 249 | 569 | 06 | 268 | 239 | 42 | 129 | 679 | 25 | 159 | 237 | 21 | 489 |
| 25/01/21 to 30/01/21 | 357 | 55 | 230 | *** | ** | *** | 156 | 24 | 112 | 440 | 82 | 570 | 290 | 16 | 259 | 249 | 52 | 228 |
| 01/02/21 to 06/02/21 | 249 | 51 | 470 | 589 | 22 | 246 | 479 | 09 | 270 | 199 | 95 | 140 | 137 | 19 | 667 | 367 | 62 | 499 |
| 08/02/21 to 13/02/21 | 178 | 64 | 239 | 456 | 54 | 680 | 457 | 64 | 680 | 680 | 43 | 157 | 690 | 53 | 157 | 489 | 15 | 780 |
| 15/02/21 to 19/02/21 | 127 | 08 | 350 | 588 | 12 | 129 | 790 | 61 | 579 | 467 | 79 | 450 | 167 | 43 | 490 | 799 | 52 | 138 |
| 22/02/21 to 27/02/21 | 445 | 46 | 330 | 116 | 81 | 380 | 300 | 33 | 148 | 120 | 33 | 139 | 679 | 24 | 347 | 390 | 28 | 350 |
| 01/03/21 to 06/03/21 | 245 | 19 | 478 | 255 | 23 | 247 | 139 | 30 | 118 | 145 | 04 | 248 | 378 | 87 | 179 | 133 | 75 | 456 |
| 08/03/21 to 13/03/21 | 124 | 72 | 570 | 367 | 69 | 450 | 359 | 71 | 236 | 129 | 22 | 237 | 278 | 71 | 155 | 480 | 29 | 135 |
| 15/03/21 to 20/03/21 | 116 | 88 | 288 | 170 | 86 | 457 | 160 | 70 | 235 | 126 | 95 | 249 | 680 | 49 | 289 | 235 | 05 | 140 |
| 22/03/21 to 27/03/21 | 167 | 43 | 689 | 169 | 69 | 225 | 130 | 47 | 566 | 347 | 40 | 578 | 179 | 75 | 113 | 257 | 47 | 278 |
| 29/03/21 to 03/04/21 | *** | ** | *** | 690 | 57 | 179 | 236 | 18 | 369 | 579 | 12 | 138 | 350 | 83 | 670 | 359 | 74 | 239 |
| 05/04/21 to 10/04/21 | 136 | 00 | 370 | 478 | 94 | 220 | 126 | 97 | 458 | 570 | 27 | 458 | 667 | 92 | 255 | 390 | 28 | 378 |
| 12/04/21 to 17/04/21 | 466 | 62 | 390 | 466 | 64 | 338 | 230 | 50 | 370 | 224 | 88 | 369 | 888 | 47 | 269 | 277 | 66 | 457 |
| 19/04/21 to 24/04/21 | 568 | 95 | 348 | 677 | 07 | 359 | 170 | 88 | 125 | 155 | 13 | 490 | 499 | 27 | 368 | 360 | 95 | 357 |

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మహారాష్ట్రలో పుట్టిన మట్కా పోరుగున ఉన్న నిజామాబాద్ జిల్లాలో దశాబ్ధల క్రితం అడుగుపెట్టింది. ఒకనాడు చార్టుల రూపంలో బొంబాయి కేంద్రంగా మట్కా చీటిలు నేడు ఆన్ లైన్ గేమ్ గా మారింది. గూగుల్ ప్లే స్టోర్ లో మట్కా డౌన్ లోడ్ చేసుకునే జోరుగా అడేస్తున్నారు అందరూ. మట్కా బుకిలు, బీటర్లు నేడు అదే ముంబాయి కేంద్రంగా పోరుగున ఉన్న ధర్మబాద్ అడ్డాగా మట్కాను నిర్వహిస్తున్నారు నిర్వహకులు. పేద నుంచి మొదలు కోని ధనికుల వరకు, విద్యార్థులు మొదలుకుని ముసలి వరకు వారి జీవితాలను బుగ్గిచేస్తుందని ప్రభుత్వాలు మట్కాను నిషేదించాయి. ఇప్పటి వరకు వందల మంది బుకీలను అరెస్టు చేయ్యడం, బీటర్ లను పట్టుకోవడం జరిగింది. కాని దానిని నిర్మూలన సాధ్యం కాలేదు. మట్కా పేకాట లాగా కాకుండా వందలమంది ఎక్కడి వారైనా ఎక్కడైనా ఆడే జూధం కావడంతో దానిని ఇప్పటి వరకు శాశ్వతంగా నిషేధించినప్పటికి ఫిడి యాక్టు కేసులను నమోదు చేసినప్పటికి ఇది ఒక మహమ్మారిలాగా ఇంకా సజీవంగానే ఉంది. మట్కాలేని ప్రాంతం ఉమ్మడి జిల్లాలో లేదంటే అతిశయోక్తి కాదు. మట్కా నేడు ప్రతి ఓక్కరి స్మార్ట్ ఫోన్ లో జోరుగా సాగుతుంది. పాత చార్టులలో ఉన్న కళ్యాణ్ డే, కళ్యాణ్ నైట్, ముంబాయి డే, ముంబాయి నైట్, మీలన్ డే, మీలన్ నైట్, శ్రీదేవి , టైం బజార్, రాజదాని పేర్లతోనే చార్టుల మాధిరిగా ఆన్ లైన్ లో అడేస్తున్నారు. ప్రతి ఏరియాలో మట్కా బీటర్ కు ఆన్లైన్ లో చూసుకుని ఓపెన్, క్లోజ్ అనే నంబర్ లను చెప్పుకుని డబ్బులు ఇస్తుంటారు. ఓపేన్ లో రూ.10 కి నంబర్ వస్తే రూ.90 చెల్లిస్తారు. అదే క్లోజ్ అంటే రూ.10 పందే కాసిన వారికి రూ.900 చెల్లిస్తారు. అసలు ముంబాయి కేంద్రంగా ధర్మబాద్ అడ్డాగా జరిగే ఈ దందాలో ఓపెన్ ఆటలో రూ.10 కమీషన్ తీసుకుంటే, క్లోజ్ లో రూ.100 కమీషన్ రూపంలో తీసుకుంటారు. ఒకప్పుడు చార్టుల విషయంలో ఎవిధంగా రహస్యంగా ఆటను అడేవారు ఇప్పుడు అదే తరహాలో రహస్యంగా మట్కాను నిర్వహిస్తున్నారు. ఎవరైతే మట్కా డబ్బులు తీసుకుంటారో వారే సంబందిత వ్యక్తి పేరు మీదా ఓపెనా, క్లోజా అని రాసుకుని వారికి ఒక రహస్య సంఖ్య నెంబర్ ను ఇస్తారు. ప్రతి రోజు మట్కా ఓపెన్, క్లోజ్ రెండు సమయాలలో నిర్వహిస్తారు. మొదటిది కోన్ని మట్కాల నిర్వహణ సమయం ఆన్ లైన్ లో మధ్యహ్నాం 3.15 నిమిషాలకు ఓపెన్ జరిగితే, క్లోజ్ సాయంత్రం 6 గంటలకు అవుతుంది. రాత్రి వేళకు సంబందించినధి ఓపేన్8.45,క్లోజ్ రాత్రి 11.20 నిమిషాలకు జరుగుతుంది. ఎవ్వరైతే ఎ మట్కాపై డబ్బులను పందే కాస్తారో వారు ఆన్ లైన్ లొ చూసుకుని వారికి కేటాయించిన నంబర్ తో బుకీలను, బీటర్ లను ఆశ్రయిస్తే వారు గెలిచిన డబ్బులను అందిస్తారు. ఆన్ లైన్ విధానం కావడంతో ఈ ఆటలో వేల మంది అడుతు తమ జీవితాలను పణంగా పెట్టుకునీ మట్కా అడుతున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో మట్కా నిర్వహకులపై షీట్ లను ఓపేన్ చేసిన చరిత్ర ఉంది. అయినప్పటికి చాలమంది ఇంకా మట్కాను వీడటం లేదు. ఇప్పటికి నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు చాల ప్రాంతాలలో మట్కా రాసే బుకీలు, బీటర్లు మట్కా ఆడే వారివద్ధ నగధును తీసుకుని ధర్మబాద్ కేంద్రంగా ఉన్న ఎజేంట్ లకు డబ్బులు చేరవేస్తున్నారు. . నిజామాబాద్ జిల్లాలో వందల మంది మట్కా బీటర్ లు నిత్యం పనిచేస్తున్నారు. ముఖ్యంగా నగరంలో శాంతినగర్, ఆటోనగర్ లోని గౌసియా



| ...E | FORUM | TRICK ZONE | INSTALL APP | Refresh | 66 |
|---|---|---|---|---|---|
| 60 | 74 | 27 | 10 | 51 | 85 |
| 04 | 58 | 61 | 51 | 39 | 32 |
| 67 | 43 | 19 | 80 | 57 | 58 |
| 91 | 39 | 44 | 40 | 33 | 16 |
| 40 | 83 | 47 | 79 | 26 | 11 |
| 90 | 77 | 84 | 33 | 00 | 73 |
| 17 | 39 | 59 | 11 | 66 | 44 |
| 19 | 50 | 19 | 94 | 33 | 78 |
| 04 | 57 | 03 | 07 | 40 | 42 |
| 40 | 57 | 51 | 72 | 16 | 07 |
| 60 | 44 | 98 | 98 | 96 | 10 |
| 19 | 22 | 22 | 62 | 82 | 38 |

మజీద్ వద్ద, నయా బ్రిడ్జి, డైరీ ఫాం, మిర్చికంపౌండ్, నిజాంకాలనీ, నాగారం, మాలపల్లి, ఆటోనగర్ లోని సీఎం రోడ్, హెూటల్ చౌరస్తా, బాబాన్ సాహెబ్ పహాడ్, హబీబ్ నగర్, ధర్మపురి హిల్స్, ధర్మపురి హిల్స్ లోని మదీనా ఈద్గా, సారంగాపూర్ లోని నెహ్రూనగర్ ప్రాంతాల్లో మట్కా నిత్యం కొనసాగుతుంది. నిజామాబాద్ జిల్లాకు అతి దగ్గరగా ఉన్న ధర్మబాద్ కు నిత్యం రాకపోకలతో నిత్యం లక్షలాధి రూపాయలు చేతులు మారుతున్నారు. రూ.10 నుంచి రూ.1000 వరకు పందే కాసే ఈ జూదం మోసం చేసే ప్రక్రియ ఉండదు అని ఆడేవారు నమ్ముతారు. అంతే గాకుండా చిన్నమొత్తంలో వచ్చిన డబ్బులను పెద్ద మొత్తంలో పందేంగా కాసి సర్వస్వంను కోల్పోతున్నారు. ప్రతి పోలిస్ స్టేషన్ ల పరిధిలో బీటర్లు డబ్బులు వసూళ్లు చేసి పోలీసులకు ముట్టచెబుతున్నట్లు ఆరోపణలున్నాయి. నగర శివారులోని ఓ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే కానిస్టేబుల్ మట్కా రాయుళ్ళ నుంచి డబ్బులు వసూళ్ళకు పాల్పడుతున్నట్లు తెలిసింది. అయితే సదరు కానిస్టేబుల్ గతంలో 5వ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించారు. జిల్లాలో చాలమంది మట్కా కేసుల నేరస్థులకు ఇంటిపేరుగా మట్కా పేరుగానే ఉందంటే అతిశయోక్తి కాదు. నేడు

# బారెగూడలో ఘనంగా పీరీల ఊరేగింపు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికాగజ్ నగర్ మండలం బారేగూడ గ్రామంలో సోమవారం డప్పు వాయిద్యాలతో ఘనంగా పీరిలను ఊరేగించారు. గామంలోని వాడవాడలా తిరుగుతు ప్రజలకు ఆశీర్వాదం ఇచ్చారు. భక్తులు పీరీలకు తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పెద్ద సరిగత్ ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకోవాలని పిరిలనిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మల్లేష్, నందయ్య, మెంగాజీ, దేవర వినోద్, భక్తులు పాల్గొన్నారు.

# బిజేవైఎం ఏబివీపీ నాయకుల ముందస్తు అరెస్ట్



అక్షర విజేత మహాదేవపూర్ డిఎస్సి వాయిదా వేయాలని గ్రూప్ 1,2 పోస్ట్ లు పెంచాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. అందులో భాగంగా మహాదేవపూర్ మండలం లోని బీజేవైఎం,ఏబీవీపీ నాయకులను అర్ధరాత్రి 11 గంటల సమయం లో భారీ వర్షం లో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు .అరెస్ట్ అయినా వారిలో బీజేవైఎం మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, జిల్లా ఉపాధ్యక్షుడు లింగంపల్లి జోగేశ్వర్ రావు కార్యదర్శి బల్ల సంపత్, ఏబీవీపీ నగర కార్యదర్శి పేట సాయి, నాయకులు గోగుల కృష్ణ, రవితేజ, సుశాంత్, వెంకటేష్, సంజయ్ లు ఉన్నారు...

# ప్రజావాణికి దరఖాస్తులు నిల్-అధికారులు డుమ్మా



అక్షరవిజేత,చారకొండ:ప్రజావాణికి అధికారులు హాజరుకావాలని, ప్రజల ద్వారా దరఖాస్తులు తీసుకుంటామని తాసిల్దార్ కేసి ప్రమీల తెలిపారు.సోమవారం చారకొండ మండలం తాసిల్దార్ కార్యాలయం లో ప్రజావాణికి తాసిల్దార్ మాత్రమే హాజరు కావడం జరిగింది.ప్రజావాణికి ప్రజలు,రైతుల నుండి ఎలాంటి దరఖాస్తు రాలేదని ఆమె తెలిపారు. ప్రజావాణి కి సంబంధిత అధికారులు హాజరు కాకపోవడంపై వారిపై శాఖపరమైన చర్య తీసుకుంటామని అన్నారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ప్రజలు తమ సమస్యలను దరఖాస్తుల ద్వారా తెలియపరచాలని అన్నారు.ప్రజావాణికి సంబంధిత శాఖల అధికారులు హాజరు కాకపోతే ప్రజల ద్వారా వచ్చే దరఖాస్తులు స్వీకరించి అధికారు లేకపోతే ప్రజలకు ఏ విధమైన సమాధానం ఇవ్వగలుగుతారు చర్చించుకోవాల్సిన విషయం.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుకు సన్మానం

**మా యువతకు మార్గదర్శి రామకోటి రామరాజు**
**సిద్దిపేట జిల్లా శ్రీరామ భక్త బృందం**



**అక్షర విజేత గజ్వేల్ :**గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు కు భక్తిరత్న జాతీయ పురస్కారం వచ్చిన శుభ సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో సోమవారం నాడు శ్రీరామభక్త బృందం ఆధ్వర్యంలో రామకోటి రామరాజు కు శాలువా కప్పి జ్ఞాపిక అందజేషి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీరామ భక్త బృందం వారు మాట్లాడుతూ శ్రీరామ తారక మంత్రాన్ని గత 25 సంవత్సరాల నుండి నిర్విరామంగా లక్షల మంది భక్తులచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అమెరికా లాంటి ప్రాంతాలనుండి లిఖింప జేయడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు. చదువు రాని వారితో సైతం కోటి రామనామాలు లిఖింప జెపించడం రామకోటి రామరాజు కృషి పట్టుదల అమోఘం అన్నారు. ఈ విషయాన్ని గ్రహించిన సాహితి సంస్థ వారు భక్తిరత్న జాతీయ పురస్కారంతో ఘనంగా సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. మా యువతకు రామకోటి రామరాజు గారే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ బృందం ప్రతినిధులు తంగళ్లపల్లి నరేష్, అయిత శ్రీకాంత్, బొల్గం శ్రీనుగౌడ్, జపా మధుసూదన్ రెడ్డి, మామిడాల సురేష్, నాగేందర్, వేణు, చిరంజీవి, అర్చకులు మల్లిపెద్ది నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

**చొప్పదండిలో స్పెషల్ డ్రైవ్**



**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి మండలము మున్సిపల్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమం పై ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అలాగే అంగన్వాడి స్కూల్ పరిధిలో ర్యాలీ నిర్వహించి రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగనవాడికి పంపించాలని అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తామని వీధులలో తిరుగుతూ అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి పిడి కృష్ణ ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమాదేవి రేణుక వార్డు ఆఫీసర్లు సాయి కృష్ణ సాగర్ ఏ డబ్ల్యూ టి ఎస్ మల్లేశ్వరి రజిత లలిత భాగ్యలక్ష్మి సోమల సుజాత స్వరూప రాజసులోచన పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**–అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి అసెంబ్లీలో ప్రసంగించాలని కోరుతూ సోమవారం ఆసిఫాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి ఎమ్మెల్యే ఇంటి వరకు అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే కోవా లక్ష్మికి వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ఆర్డీవోకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత..**



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ నియోజకవర్గంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేయడాన్ని నిలుపుదల చేయడాన్ని ఆర్డిఓ బాణావత్ శ్రీరాములు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం సామాజికవేత్త రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి మాట్లాడుతూ... వెనుకబడిన ప్రాంతమైన ఇక్కడ నిరుపేదలైనటువంటి ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ పిల్లలు ఉండడం వలన ఆర్థిక సోమత లేక పోవడం వల్ల కార్పొరేటు స్కూల్లో చదువుకోలేక మెరుగైన చదువు కోసం ప్రైవేటు పాఠశాలకు వెళ్తే పాఠశాల యజమానులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసి నిరుపేదలైనటువంటి పిల్లలు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. తక్షణమే నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రవేట్ పాఠశాల యజమానులకు సమీక్ష సమావేశం నిర్వహించి అధిక ఫీజులు వసూలు చేయకుండా నియంత్రించాలని ఆర్డీవోకు తెలిపారు. లేని సమక్షంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లోటి భాస్కరాచారి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు అంకం చంద్రమౌళి, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, చేరుపల్లి జయలక్ష్మి, కూరెళ్ళ కృష్ణ చారి,ముసిని సత్యం, రజినీకాంత్, గౌరోజు బ్రహ్మచారి ,కూరెళ్ళ రామకృష్ణ చారి, ఇరగ దిండ్ల కృష్ణ, కొర్ర కిషన్ నాయక్,బొడ్డు మల్లేష్ గౌడ్, రాజలక్ష్మి , మంగమ్మ ,వనం బుచ్చయ్య, కోప్పరి శ్రీను పాల్గొన్నారు.

## ప్రాణాలు పోతున్న మేము చలించాం.

**కలకుడిమ పంచాయతీ అధికారుల తీరు.**



**అక్షర విజేత తల్లాడ:**తల్లాడ మండల పరిధిలోని పంచాయతీ పరిధిలో పలు కాలనీలలో అపరిశుభ్రమైన వాతావరణం సీజనల్ వ్యాధులకు అపూర్వ స్వాగతం పలుకుతుంది. మేము ఉన్నాము మీరు వచ్చి ప్రజల పాలిట శాపంగా మారి ప్రజలను అనేక వ్యాధులతో వారి ప్రాణాలను తీసుకువెళ్లండి అంటూ వారిని ఆసుపత్రి పాలు చేసి కడుగు పెద కుటుంబాలను సైతం కృంగదీసేల చేయాలంటూ అపరిశుభ్రమైన వాతావరణం సీజనల్ వ్యాధులకు పలు సంకేతాలను ఇస్తుంది. పంచాయతీ పరిధిలోని పలు కాలనీలలో చెత్తాచెదారంతో నిండిపోయాయి.పాములకు అనేక రకమైన వ్యాధులకు అడ్డాగా మారాయి. అసలే వర్షాకాలం దోమల బెడద వీటి నుంచి తప్పించుకోవాలి అంటే సంపన్నులుకే సాధ్యమైనంత పరిస్థితి ఏర్పడింది. సైడ్ డ్రైనేజీ వ్యవస్థ లేదు. వర్షపునీలు రోడ్ల వెంపటి గుంటలుగా ఏర్పడి దోమల అభివృద్ధికి తోడ్పడుతున్నాయి. డెంగ్యూ మలేరియా అనేక రకమైన అంటువ్యాధులు కూడా విజృంభించే సమయంలో పంచాయతీ అధికారిలు సమస్యలను గుర్తించి వాటిని సందర్భాలు లేవు. సీజనల్ వ్యాధుల భారీన పడి చాలామంది ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. అధికారులు మాకేం కాదు అనే నిర్లక్ష్యంలో ఉన్నారో తెలియదు కానీ వారి నిర్లక్ష్యం మాత్రం ప్రజల పాలిట శాపంగా మారాయి. చెత్త సేకరించే వాహనాలు ఉన్న అవి కాలనీలకు మాత్రం అవి



రావు కనీసం చెత్త సేకరణకు కనీసం వరలతో చెత్త కుండీలు కూడా ఏర్పాటు చేయలేకపోతున్నారు. ఆదివారం సీజనల్ వ్యాధుల బారినపడి కొత్తపల్లి బాలకృష్ణ అనే వికలాంగుడు మరణించాడు. బాలకృష్ణకు పేదరికంలో జీవిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తన మరణంతో దిక్కుతోచని పరిస్థితుల్లోకి కుటుంబం వెళ్లింది. దీనికి సంబంధించి అక్షర విజేత దినపత్రికలో వార్త ప్రచురించిన అధికారులు మాత్రం నిమ్మకు నీరుతున్నట్లు వ్యవహరిస్తున్నారు. మాకు ఏమవుతుంది మాకు నెలకి జీతం వస్తుంది అనే ధోరణితో పని చేస్తున్నారు. ఇప్పటికైనా చలించి ప్రజలను సీజనల్ వ్యాధుల భార్యలు పడకుండా కాపాడుతారా లేదా పాత పద్ధతి అవలంబిస్తారా వేచి చూడాలి.

## రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా 24వ వార్డులో డ్రైనేజీలలో ఎక్కడపడితే వర్షం నీరు నిలిచిపోవడంతో ప్రజల పిలుపు మేరకు వెళ్లి సమస్యలను తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్

**అక్షర విజేత గద్వాల్ బ్యూరో**గద్వాల పట్టణం 24వ వార్డ్ అహమ్మద్ నగర్ కాలనీలో రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా డ్రైనేజీలలో ఎక్కడపడితే అక్కడ వర్షం నిలిచిపోవడంతో కాలనీ వాసుల పిలుపు మేరకు మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్,వార్డ్ కౌన్సిలర్ శ్రీను వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ.గత ఎమ్మెల్యే ఎలక్షన్లలో ఇచ్చిన హామీ మేరకు కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అదేవిదంగా వర్షాల కారణంగా ఎలాంటి సమస్య లేకుండా చూస్తామన్నారు వెంటనే మున్సిపల్ అధికారులు ఏఈ నితీష్ రెడ్డి, ఏఈ కృష్ణ గారిని పిలిపించి అతి త్వరలోనే ప్రభుత్వ నిధులు వచ్చిన వెంటనే డ్రైనేజీ పైప్ లైన్ వేయించి కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అదేవిదంగా వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మీ చుట్టూ ప్రక్కల పరిసరాలను ఎప్పటికి అప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.కోటేష్ వార్డ్ పెద్దలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక అంశాలపై పోలీస్ కళా బృందం విద్యార్థులకు అవగాహన

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**–కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం ఈస్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని విల్లేజ్ నెంబర్ 12లో సోమవారం పోలీస్ కళాబృందం వారు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా బృందం సభ్యులు నూతన చట్టాలు ట్రాఫిక్ నియమాలు సైబర్ మోసాలు షి టీమ్స్ గంజాయి నివారణపై అవగాహన కల్పించారు సీసీ కెమెరాల ఆవశ్యకతను వివరించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హిరామన్ పోలీసు సిబ్బంది కళాబృందం సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com